# 20

# 1 పేతురు:

# సగౌరవంగా శ్రమననుభవించుట

**శీర్షిక**

మొదటి పేతురు పత్రిక రచయిత యొక్క పేరున పిలువబడింది: "యేసుక్రీస్తు అపొస్తలుడైన పేతురు" (1:1). అపొస్తలుడైన పేతురు ఈ రచనకు లేఖకుడని ఆది రచయితలు ఏకగ్రీవంగా అంగీకరించారు. పేతురు అంటే "బండ" లేక "రాయి" అని అర్థం.

**పూర్వ చరిత్ర**

ఇది మరియొక "సాధారణ పత్రిక." మిగిలిన సాధారణ పత్రికలు: 2 పేతురు; 1, 2, 3 యోహాను; మరియు యూదా.

బైబిలు పాత్రలలో పేతురు బాగుగ ఎరుగబడినవాడైయున్నాడు. విదితమైన అతని "మానవత్వానితో" మనం గుర్తించవచ్చు. క్రీ.శ. 64నుండి ప్రారంభమైన నీరో హింసా కాలంలో, పారంపర్యాన్ని బట్టి, క్రీ.శ. 65-67 ప్రాంతంలో పేతురు తలక్రిందులుగా సిలువవేయబడినట్టు చెప్పబడింది.

సంఘాన్ని బలపరచి, పోషించాలనే ప్రభువైన యేసు యొక్క ఆదేశాన్ని పాక్షికంగా నెరవేర్చేదానిలో భాగంగా పేతురు యొక్క రచనలు వ్రాయబడియుండవచ్చు (లూకా 22:32; యోహాను 21:15-17). ఈ మొదటి ఉత్తరం "పొంతు, గలతీయ, కప్పదొకియ, ఆసియ, బితునియ అను దేశములయందు చెదరినవారిలో చేరిన యాత్రికులకు శుభమని చెప్పి వ్రాయునది" (1:1). చిన్న ఆసియా యొక్క ఉత్తర భాగంలో ఉన్న అయిదు రోమా పాలిత రాష్ట్రాల్లో ఉన్నవారికి వ్రాయబడినది. ఈ అయిదు ప్రాంతాల ఎక్కువ భాగం నేటి టర్కీలో చేరి ఉన్నాయి. "చెదరినవారిలో చేరిన యాత్రికులకు" అనేది చెదరిని యూదులను ప్రస్తావించినట్టు గోచరిస్తుంది గాని క్రైస్తవులు కూడ చెదరియున్నారు (అపొస్తలుల కార్యములు 8:1నుండి.). "యాత్రికులము" అనే పేతురు యొక్క ప్రయోగం క్రైస్తవులకు ఈ లోకము స్వ గృహము కాదని జ్ఞప్తికి తెస్తుంది (2:11). గ్రంథాన్ని యిలా వ్యవహరించడంలో పేతురు ప్రాథమికంగా అన్యజనుల శ్రోతలను మనస్సులో పెట్టుకున్నట్టున్నాడు (2:10; 4:3, 4; వగైరాలు).

5:12లో తన మొదటి ఉత్తరాన్ని సంగ్రహం చేస్తున్నాడు: "నేను క్లుప్తముగా వ్రాస్తూ, హెచ్చరించుచు, ఇదియే దేవుని సత్యమైన కృప అని సాక్ష్యమిచ్చుచు, ... ఈ సత్యకృపలో నిలుకడగా ఉండుడి!" శ్రమానుభవము, హింస పెట్టడం, శోధనలు పేతురు మనస్సులో ఉండేది యివి మాత్రమే. ఈ రచనలో శ్రమను గూర్చి 16 సార్లు ప్రస్తావించాడు.

5:12లో అతడిలా అన్నాడు, "మీరు *శ్రమలయందు కూడ సత్యకృపయందు నిలిచి యుండునట్లు మిమ్మును హెచ్చరించుచు, ఇదియే దేవుని సత్యమైన కృప అని సాక్ష్యమిచ్చుచు సంక్షేపముగా వ్రాసితిని.*" ప్రభువైన యేసు యొక్క శ్రమానుభవము తన్ను అనుసరించేవారికి మాదిరియని ఈ రచన నొక్కి చెప్తుతోంది (2:21-25; 3:18నుండి.; 4:1, 13; మొదలైనవి).

క్రీ.శ. 64 అగ్ని ప్రమాదం తరువాత నీరోచే ఆరంభింపబడిన శ్రమయే ప్రస్తావించ బడినట్టయితే, దానికిని, పేతురు మరణానికిని; దాదాపు క్రీ.శ. 64-67 మధ్య కాలంలో వ్రాయబడియుండాలి.

ఈ రచన వ్రాయబడిన స్థలం ఎక్కువ ప్రశ్నార్థకంగా మిగిలిపోయినవాటిలో ఒకటి. ఇది వ్రాసేటప్పుడు తాను "బబులోనులో" ఉన్నట్టు పేతురు సూచిస్తున్నాడు (5:13). ఇది నిగూఢంగా రోమును సూచించే పద్ధతి విధానమని అనేకులు తలంచుతారు: పేతురు తన చివరి దినాలు రోములో గడిపినట్టు బలీయమైన పారంపర్యం ఉంది; రోమును "బబులోనని" పిలువడం అసాధారణం ఏమీ కాదు (ప్రకటన 17:18). పేతురు తానుండే స్థలమును గూర్చి అస్పష్టంగా ఉండనవసరం లేదు గనుక కొందరు దీనిని కాదంటారు. యూఫ్రటీస్ పైనున్న అసలైన బబులోనులో తన అనేక ప్రయాణాల్లో ఉండినట్టు వారు వక్కానిస్తారు (అపొస్తలుల కార్యములు 12:17). ఈ విపత్కరాన్ని సర్దుబాటు చేసే మార్గమే లేదు, కాని పేతురు రోములో కాలం గడిపినా, "పేతురు మొదటి పోపు" అనే క్లెయిమ్‌కు ఏ ప్రామాణిక ఆధారం లేదు. సంఘాలంతటి మీద తాను "పోపును" అనకుండ స్థానిక సంఘంలో ("మీ మధ్యనున్న దేవుని మంద," 2 వ.) తాను "పెద్దలలో" ఒకడైయుండి పని చేస్తున్నట్టు పేతురు చెప్పుకున్నాడు (5:1), అంటే అనేక పెద్దలలో ఒకడు.

**అవుట్‌లైన్**

వందన వచనం (1:1, 2).

I. దేవుని సత్యమైన కృప (1:3-2:10).
   A. సాక్ష్యము: గొప్ప రక్షణ (1:3-12).
   B. సాధారణ హెచ్చరిక (1:13-2:10).

II. దేవుని సత్యమైన కృప మనలను నిలబెట్టడానికి సహాయపడుతుంది (2:11-3:12).
   A. ఆయా బాంధవ్యాలలో నిలిచియుండుట (2:11-3:7):
      1. అవిశ్వాసులతో సంబంధాలు (2:11, 12).
      2. దేశముతో సంబంధాలు (2:13-17).
      3. యజమానులతో సంబంధాలు (2:18-25).
      4. వివాహంలో సంబంధాలు (3:1-7).
   B. సాధారణమైన హెచ్చరిక (3:8-12).

III. దేవుని సత్యమైన కృప శ్రమలలో నిలిచియుండ సహాయం చేస్తుంది (3:13–5:11).
  A. సాక్ష్యం: శ్రమలను గ్రహించుకొనుట (3:13–4:19).
    1. శ్రమలను సహించవలసిన అవసరత (3:13–22).
    2. శ్రమలను సహించుతూ ఎలా జీవించాలి (4:1–11).
    3. శ్రమల వెనుక గల ఉద్దేశం (4:12–19).
  B. సాధారణమైన హెచ్చరిక (5:1–11).

ముగింపు, దీవెన (5:12–14).

### 1 పేతురుకు వ్రాసిన పత్రికనుండి పాఠాలు

"ఆరోగ్యము, ఐశ్వర్యము అనే సువార్త" నేడు బహుగా ప్రజాదరణ పొందుతుంది. "కేవలం క్రైస్తవుడుగా ఉండు," "నీ సమస్యలన్నీ మాయమైపోతాయి" అని జనులకు చెప్పబడింది. దానికి భిన్నంగా, ప్రభువును అనుసరించేవారికి వచ్చే సమస్యలను గూర్చి యేసును, ఆయన అపొస్తలులును యథార్థంగా తేల్చి చెప్పారు (మత్తయి 5:11; అపొస్తలుల కార్యములు 14:22; 2 తిమోతి 3:12). తన పిల్లల యొద్దనుండి దేవుడు శ్రమలను తొలగించుతాడనేది 1 పేతురు యొక్క సందేశం కాదు, గాని ఆయన కృపద్వారా మనం సమస్యలను సహించగలుగుతాం. వాస్తవానికి వాటిద్వారా మనం శుద్ధ సువర్ణంగా చేయబడతాం.

లోక సంబంధమైన జీవితాన్ని ఒక వ్యక్తి జీవించి (4:3 చూడు), ఆ తరువాత క్రైస్తవుడైనప్పుడు, లోక సంబంధులైన తనవారు ఆ నిర్ణయం పట్ల హర్షం వ్యక్తం చేయలేదనే ఆశ్చర్యము, నిరాశ అతన్ని తాకుతుంది (4:4ను ఆలోచించు).

క్రైస్తవులుగా మనం *గౌరవంగా శ్రమ అనుభవించ* నేర్చుకోవాలి. అందులో ప్రత్యేకంగా శ్రమకు మనం పాత్రులము కానప్పుడు, ప్రతీకారానికి పాల్పడక క్రీస్తుయేసువారి అనుచరులుగా ప్రవర్తించుతూ, తండ్రియందు నమ్మికయుంచేవారంగా ఉండాలి.

---

## శారా కుమార్తెలు (1 పేతురు 3:1-7)

అబ్రాహాము విశ్వాసులకు తండ్రియైతే (ఆదికాండము 17:5; రోమా 4:11), శారా విశ్వాసులకు *తల్లియైయుంది* (ఆదికాండము 17:16; యెషయా 51:2). కల్దీయుల ఊరు అనే చోటునుండి వాగ్దాన భూమివరకు, దానికి తరువాత కూడ ఆమె అతనితో ఉంది. అబ్రాహాముకు దేవదూతలు కన్పించినప్పుడు, బైబిల్లో ఆతిథ్యం చేసిన స్త్రీలలో తొలి స్త్రీగా శారా కనిపించింది. ఎట్టకేలకు ఇస్సాకు జన్మించినప్పుడు, అది అబ్రాహాము యొక్క విశ్వాసమునకు ప్రతిఫలంగా కన్పించినట్టే శారా యొక్క విశ్వాసపు ఫలితంగాను జరిగింది (హెబ్రీయులకు 11:11).

కొన్ని వివాహ సూత్రాలను ఉదహరించడానికి శారా ఉపయోగింపబడింది (3:5,

6). “మీరు ఎవరి కుమార్తెలు” అనే ప్రయోగాన్ని గమనించు (KJV; NIV కూడ చూడు). 1 పేతురు 3:1–7నుండి మన పాఠం శారా కుమార్తెలందరికి కానుకగా సమర్పించుతూ, స్త్రీలందరు ఆలాటి విశ్వాసమునకు మాదిరిగా ఉండునట్లు కోరబడింది.

I. శారా కుమార్తెలు యిష్ట పూర్వకంగా లోబడువారైయుంటారు (3:1, 2, 4–6).
   A. “అటువలె” (1 వ.) అనేది యేసు మాదిరిని సూచిస్తుంది (2:21–25) ఆయన దేవుని చిత్తానికి యిష్టపూర్వకంగా లోబరచుకున్నారు.
      1. న్యూనతకు, లోబడడానికి సంబంధం లేదు.
         ఎ. యేసు దేవునికంటె తక్కువైనవాడు కాడు (ఫిలిప్పీయులకు 2:5).
         బి. “జీవమను కృపావరములో భార్యభర్తలు భాగస్వాములని” పేతురు నొక్కి చెప్పాడు (7 వ., KJV). వారిలో ఎవరును ఒకరికంటెనొకరు ప్రాముఖ్యమైనవారు కారు.
      2. అది దేవుని చిత్తాన్ని గౌరవించడానికి సంబంధించింది (2:15 గమనించు)! క్రీస్తువలె మనం దేవుని సంకల్పానికి లోబరచుకోవాలి; మేలైనదేదో ఆయనకు తెలుసు.
   B. ఈ ఉత్తరంలో మొత్తంమీద పేతురు యొక్క చర్చనీయాంశం హింసింపబడడం, క్రైస్తవ స్త్రీ క్రైస్తవేతర పురుషుని వివాహం చేసికొన్నది. లోబడియుండడమనేది అన్ని వివాహాలకు వర్తిస్తుంది (ఆదికాండము 3:16; ఎఫెసీయులకు 5:22–24; కొలొస్సయులకు 3:18; తీతు 2:5).
      1. “లోబడియుండు” అనేది సైనిక పదం “తక్కువ స్థాయిలో నిలుచు” అని అర్థం (1 కొరింథీయులకు 11:3 గమనించు).
      2. “మాట లేకుండనే” అనేది “అలుక చేయకుండానే” అని సలహా యిస్తుంది. “నడవడిక” అంటే “జీవిత విధానం.” దైవభక్తిలో గొప్ప శక్తి దాగి యుంటుంది!
      3. ఈ లోబడడం పైకి కన్పించేది కాదు, లోబడు స్వభావాన్ని అది వ్యక్తపరచుతుంది.
         ఎ. నిజమైన గౌరవం (2 వ.; NASB; KJVలో “భయము” అని ఉంది); (ఎఫెసీయులకు 5:33 చూడు).
         బి. “సాధువైనట్టియు మృదువైనట్టియు *గుణం*” (4 వ.).
   C. శారా యొక్క ఉదాహరణ (5బి, 6ఎ వచనాలు).
      1. “యజమానుడు” అనేది గౌరవపదమైన పదం (ఆదికాండము 18:12 చూడు). “పిలుచుచు” అనేది కొనసాగించే పనిని సూచిస్తుంది.

2. అంటే ఆమె మతిలేనిదని గాని, తన ఉద్దేశాలను అభిప్రాయాలను ఎన్నడు వ్యక్తపరచదని గాని దాని భావం కాదు (ఆదికాండము 21:10 గమనించు). తన కుటుంబానికి యజమానుడుగా అబ్రాహాము ఉండాలని తాను యిష్టపడుతున్నట్టు దాని భావం.

II. శారా కుమార్తెలకు శుభప్రదమైన గౌరవం ఉంది (3:2–5).

A. "పవిత్రమైన సంభాషణ" (2 వ., KJV) "పవిత్రమైన జీవితాలను" సూచిస్తుంది (తీతు 2:4, 5 చూడు). అర్థ రహితమైన షోకులను దూరం చేయడం ఒక ఉదాహరణ (3 వ.).

1. యెషయా 3:16–25లో వర్ణించబడిన "సౌందర్య సహకారాలను" చూడు. పేతురు యొక్క మూడు రకాలు యింకా యిక్కడ ఉన్నాయి: వెంద్రుకల అలంకరణ, ఆభరణాలు, వస్త్రధారణ.

2. శారా కుమార్తెలు షోకులు చేసికొనడానికి అలవాటు పడినవారు కారు (రోమా 12:2), కాని అణకువతోను, గౌరవంతోను ఉంటారు (1 తిమోతి 2:9, 10 గమనించు).

B. శారా కుమార్తెలు తాము కన్పించే విధానంలో పూర్ణంగా పట్టించుకోనివారుగా నుండనవసరం లేదు (3–5 వచనాలు).

1. శారాయి పేరు "శారాగా" మార్చబడింది అంటే "రాజకుమారి" (ఆదికాండము 17:15నుండి.) అని అర్థం. సౌందర్యంలోను మరియు కనడంలోను ఆమె నిజంగా రాజకుమారియే (ఆదికాండము 12:14).

2. వారు తమ సొగసును పెంచుకొనడానికి కృత్రిమమైనవాటిమీద ఆధారపడరు; వారి శీలమే వారి సొగసును పెంచుతుంది. వారు గౌరవంగా మాట్లాడతారు, నడుస్తారు.

ఎ. "అలంకరించుకొనుట" అని తర్జుమా చేసిన గ్రీకు పదంనుండి మనకు "cosmetics" అనే పదం వచ్చింది.

బి. శారా కుమార్తెలు డబ్బుతో కొనలేని "అంతరంగ" సౌందర్యమును కలిగి ఉంటారు.

III. శారా కుమార్తెలకు వాడబారని అంతరంగ సౌందర్యముంటుంది (3:3–6).

A. ఒకరి జీవిత వైఖరిని గూర్చి నొక్కి చెప్పే ప్రశ్న; 3వ వచనం స్త్రీలు దుస్తులు ధరించుకొనకూడదని లేక నిషేధమని చెప్పేది కాదు!

1. అంతరంగ స్వభావము మీద మరియు దేవుని ఆనందింపజేయుట మీద నొక్కి చెప్పబడింది: "దేవుని యెదుట" (4 వ.), "దేవునియందు నిరీక్షణయుంచినవారు" (5 వ.).

2. "యోగ్యముగా నడుచుకొనుచు" అనేది శారా జీవితంలో నొక్కి

చెప్పబడింది (6 వ.).

B. మన ప్రాధాన్యతలు భౌతికమైనవాటికంటే ఆత్మ సంబంధమైనవిగా ఉన్నప్పుడు కనీసం రెండు ఫలితాలు వస్తాయి:
   1. "ఏ భయమునకు బెదరక" ఏది అడ్డు తగిలినా దాన్ని ఎదుర్కొనగలం (6 వ.) అంటే, "భయపడవద్దు" (సామెతలు 3:25 గమనించు). హింస కలిగినప్పుడు (క్రైస్తవేతర సహచరులనుండైనా), దేవుడు నీకు తోడైయుంటాడు!
   2. అంతరంగపు సౌందర్యానికి, చర్మం సున్నితంగా ఉండడానికి లేక మరోవిధంగా ఉండడానికి సంబంధం లేదు; కాలం అంతరంగ సౌందర్యాన్ని పెంచుతుందే గాని తుడిచివేయదు (3–5 వచనాలు, NIV)!

IV. శారా కుమార్తెలు ప్రేమపూర్వకంగా గౌరవించబడతారు (3:7).

A. భర్తలకును, భార్యలకును ఒకే మార్గం ("అటువలె," 7 వ.) గౌరవం యిచ్చి పుచ్చుకునేదిగా ఉండాలి.
   1. "*వారిని సన్మానించుడి*" (NIV) "honor" అని KJVలో ఉపయోగించిన పదం దానికంటె బలీయమైనది. అది "*ప్రశస్తమైనది*" అని 2:7లో తర్జుమా చేయబడింది. ఆమె ప్రశస్తమైనదని ఆమెకు తెలియనిమ్ము!
   2. "బలహీనమైన ఘటము" శరీర సంబంధమైన బలమునకు సూచించేదే గాని, విలువకు సూచించేది కాదు. తుప్పుపట్టిన బక్కెట్టుకంటె సున్నితమైన కుండ ఎక్కువ విలువగలదై ఉంటుంది.

B. శారా గౌరవింపబడి ప్రేమింపబడింది – ఆలాగే ఆమె కుమార్తెలు కూడ (సామెతలు 18:22; 31:28).
   1. అబ్రాహాముతో పాటు "జీవమను కృపావరములో" శారావలె ఉన్న తన కుమార్తెలతో పాటు ఆమె "పాలుగలదైయుంది" – భౌతికముగా ఇస్సాకు జననమందు (కీర్తన 127:3), ఆత్మ సంబంధంగా దేవుని మార్గాన్ని అనుసరించడంలో (1:4).
   2. అబ్రాహాము ఆమెను ప్రేమించి గౌరవించాడు.
      ఎ. హాగరు విషయంలో ఆమె కోర్కెలను గౌరవించాడు (ఆదికాండము 16:6; 21:10, 12).
      బి. అబ్రాహాము తన గొప్ప కుటుంబాన్ని సంరక్షించడంలో (యింటివారిని) ఆమెపై నమ్మకం పెట్టాడు.
      సి. ఆమె చనిపోయినప్పుడు అతడు విలపించాడు (ఆదికాండము 23:2).

ముగింపు

శారా కుమార్తెలనందరిని దేవుడు దీవించును గాక! నీవు శారా కుమార్తెవా? "మీరు యోగ్యముగా నడుచుకొనుచు ఏ భయమునకు బెదరకయున్న యెడల ఆమెకు కుమార్తెలగుదురు" (6 వ., NIV).